# వాస్తవం డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శనివారం
07.03.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## టీపీసీసీ మహిళా అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ



**హైదరాబాద్, మార్చి 6 :** తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణను పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆదేశాలు జారీచేశారు. ఎర్రబెల్లి స్వర్ణ వరంగల్ జిల్లాకు చెందిన సీనియర్ నాయకురాలు. గతంలో ఆమె వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పనిచేశారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ వెస్ట్ నుంచి పోటీ చేసి ఓటమి చెందారు.

# మేం అభివృద్ధి చేస్తుంటే కేటీఆర్ అడ్డుపడుతున్నడు

- సినిమా షూటింగ్‌ల కోసం విదేశాలకు వెళ్తున్నారు
- హైదరాబాద్ కంటే సుందరమైన నగరం దేశంలోనే లేదు
- చిత్ర పరిశ్రమపై సీఎం సంచలన వ్యాఖ్యలు
- హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తాం
- మూసి పక్కన నైట్ ఎకానమీనీ ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తాం
- ప్రభుత్వ స్థలాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం
- పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేశాం ..
- సన్న బియ్యం ఇస్తున్నాం

తెలుగు సినీ పరిశ్రమ టాలీవుడ్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సినిమా షూటింగ్‌ల కోసం చిత్ర యూనిట్ విదేశాలకు వెళ్తున్నారన్నారు. హైదరాబాద్ కంటే సుందరమైన నగరం దేశంలోనే లేదని పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని కొత్వాల్ గూడలో ఎకో హిల్ పార్క్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

08లో..



# రేవంత్‌రెడ్డివి కుల రాజకీయాలు

**వేం నరేందర్‌రెడ్డికి టికెటే అందుకు నిదర్శనం**

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఫైర్**


**ఖైరతాబాద్, మార్చి 6 :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుల రాజకీయాలకు పాల్పడుతున్నారని, అందుకు నిదర్శనం తన సామాజిక వర్గానికి చెందిన వేం నరేందర్‌రెడ్డికి రాజ్యసభ టికెట్ ఇప్పించుకోవడమేనని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ ఆరోపించారు. శుక్రవారం సోమాజిగూడక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యసభ సీటును బీసీ సామాజిక వర్గం నుంచి వినయ్‌కుమార్ లేదా ఎస్సీ సామాజిక వర్గం నుంచి దొమ్మాటి సాంబయ్యకు కేటాయించాల్సి ఉన్నదని, కానీ సీఎం రేవంత్ కుట్రలతో వేం నరేందర్‌రెడ్డికి దక్కిందని విమర్శించారు. రెండేండ్ల రేవంత్‌రెడ్డి పాలనలో మాదిగలు ఎక్కువగా నష్టపోయారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ కంటే ముందు విడుదల చేసిన ఉద్యోగ నియామక నోటిఫికేషన్లకు ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా వర్గీకరణ చేస్తామని స్వయంగా అసెంబ్లీలో సీఎం ప్రకటించాడని, కానీ గత నోటిఫికేషన్లకు వర్గీకరణ లేకుండానే నియామకాలు చేపట్టి మరో దశాబ్ద కాలం మాదిగలకు ఉద్యోగాలు రాకుండా చేశాడని మండిపడ్డారు. వర్గీకరణలో సైతం 11% రిజర్వేష న్ల వాటా దక్కాల్సి ఉండగా, మాల సామాజికవర్గానికి చెందిన నాయకుల ఒత్తిడితో 9 శాతానికి కుదించాడని ఆరోపించారు. సీఎం కుట్రలతోనే చట్టసభల్లో మాదిగలకు అవకాశాలు



రాకుండా పోతున్నాయని మండిపడ్డారు.

# 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వాడకంపై నిషేధం

**కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం**





16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వాడకాన్ని నిషేధిస్తూ కర్ణాటక ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ మేర కు సీఎం సిద్ధరామయ్య కీలక ప్రకటన చేశారు. అసెంబ్లీలో శుక్రవారం బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. త్వరలోనే కర్ణాటకలో 16 ఏళ్లలోపు పిల్లల సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధించబోతున్నట్లు వెల్లడించారు. పిల్లలపై సోషల్ మీడియా ద్వారా దుష్ప్రభావం పడుతోందని, చదువుపై దృష్టి సారించలేకపోతున్నారని, దీన్ని నివారించడానికే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు.చాలా కాలంగా కర్ణాటక ఈ నిర్ణయం తీసుకోబోతుందంటూ ప్రచారం జరుగుతోంది. దీనిపై గతంలో రాష్ట్ర ఐటీ మంత్రి ప్రియాంక్ ఖర్గే కూడా ప్రకటన చేశారు. విద్యా సంస్థల్లో సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధించే అంశంపై పలు యూనివర్సిటీల వీసీలతో సీఎం సిద్ధరామయ్య ఇటీవల చర్చలు జరిపారు. వీసీల దగ్గరినుంచి అభిప్రాయాలు సేకరించారు. కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండు రావ్ కూడా పిల్లలు సోషల్ మీడియా వాడటం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు బీజేపీ నేతలు కూడా ఈ విషయంలో ప్రభుత్వానికి గతంలో పలు సూచనలు చేశారు. పిల్లలు సోషల్ మీడియా బారిన పడకుండా చూడాలని బీజేపీ నేత, ఎమ్మెల్యే సురేష్ కుమార్ కోరారు. ఈ నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ దిశగా నిర్ణయం తీసుకుంది. ఇది ఎప్పటి నుంచి అమలవుతుందో తెలియాల్సి ఉంది.ఇక.. ఈ నిర్ణయాన్ని అమలు చేస్తే దేశంలో పిల్లల సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధించిన తొలి రాష్ట్రంగా కర్ణాటక నిలుస్తుంది. ఏపీ, గోవా ప్రభుత్వాలు దీనిపై ప్రతిపాదన చేసినా.. ఇంకా అమలు దిశగా ఏ నిర్ణయం తీసుకోలేదు. గత ఏడాది డిసెంబర్‌లో ఆస్ట్రేలియా దీనిపై నిర్ణయం తీసుకుని, ఇప్పటికే నిషేధాన్ని అమలు చేస్తోంది. ఫిన్లాండ్, బ్రిటన్ కూడా పిల్లల సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధించే దిశగా ఆలోచన చేస్తున్నాయి. అలాగే, అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు సొంత చట్టాలతో పిల్లల సోషల్ మీడియా వాడకంపై నియంత్రణ విధించాయి. యూరప్‌లోని ఫ్రాన్స్, స్పెయిన్ వంటి దేశాలు కూడా పిల్లలు స్కూళ్లలో సోషల్ మీడియా, మొబైల్స్ వాడకంపై నిషేధం విధించాయి.పిల్లలు చదువుపై ఫోకస్ చేయాలని ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నాయి. పిల్లలు ఎస్ఎం వాడటం వల్ల మానసిక ఒత్తిడి, ఆందోళనకు గురవుతున్నారు. నిద్రలేమి, మానసిక సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. అయితే, ఇలా బ్యాన్ చేయడం వల్ల పూర్తి ఉపయోగం లేదని మరికొందరు విమర్శిస్తున్నారు.

# సివిల్స్‌లో మెరిసిన తెలంగాణ..

**ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచే 8 మంది**

**గ్రేటర్ హైదరాబాద్‌లోనూ 8 మంది ఎంపిక**

**జాతీయస్థాయి 55వ ర్యాంక్ సాధించిన సింగరేణి కార్మికుడి కుమార్తె గుడెల్లి సృజన**

**123వ ర్యాంక్ సాధించిన అట్ల తరుణ్‌తేజ**

**సింగరేణి కోచింగ్ అభ్యర్థులే అత్యధికులు**

**ఆలిండియా టాపర్ అనూజ్ అగ్నిహోత్రి**

**తుది ఫలితాల్లో సత్తా చాటిన 25 మంది**

**హైదరాబాద్, మార్చి 6 :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించిన సివిల్స్-2025 తుది ఫలితాల్లో తెలంగాణకు ర్యాంకుల పంట పండింది. శుక్రవారం విడుదలైన ఈ ఫలితాల్లో పలువురు అభ్యర్థులు సత్తాచాటారు. అఖిల భారత సర్వీసుల్లో ఉద్యోగ నియామకాల కోసం నిర్వహించిన ఈ పరీక్ష తుది ఫలితాల్లో రాష్ట్రవ్యాప్తంగా 25 మందికి పైగా అభ్యర్థులు ఎంపిక కావడం విశేషం. జాతీయ స్థాయిలో ప్రథమ ర్యాంకర్‌గా రాజస్థాన్‌లోని చిత్తోడ్‌గఢ్ జిల్లా రవత్‌భాటాకు చెందిన అనూజ్ అగ్నిహోత్రి నిలిచారు. అగ్నిహోత్రి అదే రాష్ట్రంలోని జోధ్‌పూర్ ఎయిమ్స్‌లో ఎంబీబీఎస్ చదివాడు. మూడో ప్రయత్నంలో సివిల్స్ టాపర్‌గా నిలిచాడు. చెన్నైలోని అన్నా యూనివర్సిటీ నుంచి ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో బీఈ పూర్తిచేసిన రాజేశ్వరి సూవే ద్వితీయ ర్యాంకు సాధించింది. ఆమె తన ఆప్షనల్ సబ్జెక్ట్‌గా సోషియాలజీని ఎంచుకున్నది. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లాకు చెందిన గుడెల్లి సృజన 55వ ర్యాంక్‌తో రాష్ట్రం నుంచి అత్యుత్తమ జాతీయ ర్యాంకు సాధించి సత్తాచాటింది. సింగరేణి కార్మికుడి కుమార్తె అయిన సృజన గ్రూప్-1 ఫలితాల్లోనూ సత్తాచాటి ప్రస్తుతం ఉద్యోగ శిక్షణ పొందుతున్నారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన అట్ల తరుణ్‌తేజ 123వ ర్యాంక్‌తో సత్తాచాటాడు. జిల్లాల వారీగా తీసుకుంటే ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచే ఏకంగా 8 మంది ఉద్యోగాలు పొందారు. గ్రేటర్ హైదరాబాద్ నుంచీ 8 మంది ఉద్యోగాలు సాధించడం విశేషం.ప్రస్తుత ఫలితాల్లో 10 మంది ఓబీసీ అభ్యర్థులు, నలుగురు ఎస్టీ అభ్యర్థులు, ముగ్గురి చొప్పున ఎస్సీ, జనరల్ క్యాటగిరీ అభ్యర్థులు, మొత్తంగా 16 మంది పురుష అభ్యర్థులు, నలుగురు మహిళా అభ్యర్థులు విజేతలుగా నిలిచారు. యూపీఎస్సీ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ



రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. సింగరేణి ఉద్యోగి రాజేశం కుమార్తె జి సృజన జాతీయ స్థాయిలో 55వ ర్యాంకు సాధించడంపై సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి హర్షం వ్యక్తంచేశారు. సివిల్స్ విజేతలకు అభినందనలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశం



**వాస్తవం : తంగళ్ళపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం చీర్లవంచ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు నూతన గృహప్రవేశనికి హాజరైనా ప్రజాప్రతినిధులు,అధికారులు,నాయకులు. పేదోడి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇండ్లు అని మాట్లాడిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీగూడు లేని నిరుపేదలకు స్వంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమనీ ప్రతి ఒక్క అర్హులకు విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానున్నట్లు పేర్కొన్న ఏఎంసీ వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్నిరుపేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని వెల్లడించారు. లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, అధికారులు, నేతలుఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుక రాజు,ఎంపీడీఓ లక్ష్మినారాయణ, హౌసింగ్ ఏఈ హమీద్,ప్యాక్స్ డైరెక్టర్ కొండయ్య, జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీ సత్తు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు జలంధర్ రెడ్డి, సుద్దాల శ్రీనివాస్, నలువల రాజిరెడ్డి. నాయకులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**మార్కుక్ : వాస్తవం**

పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుమల్ రెడ్డి సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ పేర్కొన్నారు.శుక్రవారం మండలంలోని దామరకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు కేటాయించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారత లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలనే ఉద్దేశంతో పథకాలను మహిళల పేర్లతోనే అందిస్తున్నట్లు చెప్పారు.కొత్త రేషన్ కార్డుల మంజూరు, పాత కార్డుల్లో సభ్యుల చేర్పుతో సన్న బియ్యం పంపిణీ జరుగుతోందన్నారు. అలాగే పంట రుణమాఫీ, రైతు భరోసా, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవి విజయరమేష్, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీలిమా హైట్స్ అపార్ట్మెంట్స్‌లో మహిళా దినోత్సవ వేడుకలు




**అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో నీలిమా హైట్స్ అపార్ట్మెంట్స్‌లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ**

**వాస్తవం : శేర్లింగంపల్లి**

మియాపూర్ 240 డివిజన్, ప్రగతినగర్‌లోని నీలిమా హైట్స్ అపార్ట్మెంట్స్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ప్రముఖ సామాజిక సేవకుడు అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ అపార్ట్మెంట్ మహిళలు మరియు పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు.మహిళల కోసం వినోదాత్మక ఆటలు నిర్వహించారు. అందులోమ్యూజికల్ ఛైర్స్, ప్రొటెక్ట్ యువర్ బెలూన్,ఫిల్ ద వాటర్ బాటిల్, తగ్ ఆఫ్ వార్ వంటి ఆటలు నిర్వహించి మహిళలను ఆనందపరిచారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు ప్రకటించారు. అలాగే మొదటి బహుమతి 5,000 రూపాయలు అలాగే రెండో బహుమతి 3,000 రూపాయల విలువచేసే గిఫ్ట్ ప్రకటించడం విశేషంఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, మహిళలు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు.మహిళలకు,పిల్లలకు గౌరవం, ప్రోత్సాహం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, పిల్లలు, నివాసితులు మరియు ఏ. ఆర్. పి. టీం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మైపాల్ రెడ్డిని పరామర్శించిన
# మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**మార్కుక్ : వాస్తవం**

మర్కుక్ మండల సూర్య రిపోర్టర్ మైపాల్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి (90) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పది రోజుల క్రితం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి శుక్రవారం మైపాల్ రెడ్డిని పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్, చేబర్తి సర్పంచ్ యాదగిరి తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

**మార్కుక్ : వాస్తవం**



మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన బాగోతాల కళాకారుడు (గురువు) బబ్బురి చంద్రమౌళి గౌడ్ (56) అనారోగ్యంతో గురువారం మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో మండల మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.జెడ్పీటీసీ రామచంద్రం, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి,సర్పంచ్ అశోక్,ఉప సర్పంచ్ స్వామి తదితరులు మృతుని భార్య,కుమారుడిని కలిసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా చంద్రమౌళి గౌడ్ బాగోతాల కళకు చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.పరామర్శించిన వారిలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మరియు గ్రామస్థులు తదితరులు ఉన్నారు.






# కవిత పాదయాత్రలో పాల్గొన్న కొట్టాల యాదగిరి ముదిరాజ్

**అలిపిరి నుంచి తిరుమల వరకు పాదయాత్రగా మొక్కు చెల్లింపు**

**కవిత నిర్దోషిగా బయటపడిన సందర్భంగా తిరుమల యాత్ర**

**న్యాయవ్యవస్థపై ప్రజలకు విశ్వాసం పెరిగిందన్న యాదగిరి ముదిరాజ్**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

లిక్కర్ కుంభకోణం కేసులో జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత నిర్దోషిగా బయటపడిన నేపథ్యంలో ఆమె అలిపిరి నుంచి తిరుమల వరకు పాదయాత్రగా వెళ్లారు.ఈ పాదయాత్రలో గజ్వేల్‌కు చెందిన హైకోర్టు న్యాయవాది,జాగృతి రాష్ట్ర వైస్ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొట్టాల యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ... గతంలో కవిత లిక్కర్ కేసు నుంచి నిర్దోషిగా బయటపడాలని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామికి మొక్కుకున్నామని తెలిపారు.ఆ మొక్కు నెరవేరడంతో శుక్రవారం అలిపిరి నుంచి తిరుమల వరకు పాదయాత్రగా వెళ్లి మొక్కు చెల్లించుకున్నట్లు వెల్లడించారు.జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవితపై అక్రమ కేసు నమోదు చేసినప్పటికీ చివరకు ధర్మమే గెలిచిందని అన్నారు.ఈ పరిణామంతో కోర్టులపై సామాన్య ప్రజలకు సైతం నమ్మకం మరింత పెరిగిందని కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు.



# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 99 రోజుల కార్యక్రమాలకు శ్రీకారం

**మున్సిపల్ కార్యాలయం నుంచి ఇందిరా పార్క్ చౌరస్తా వరకు ర్యాలీ**
**పట్టణ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలి**
**వార్డు 16లో శిథిల గోడల పరిశీలన**
**వెంటనే చర్యలకు ఆదేశాలు**
**ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలి**
**చైర్పర్సన్ చందన రవీందర్, కమిషనర్ వెంకట గోపాల్**
**మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి**

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు.మున్సిపల్ చైర్పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్ అధ్యక్షతన, కమిషనర్ ఆర్.వెంకట గోపాల్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఉదయం 09:00 గంటలకు మున్సిపల్ కార్యాలయం వద్ద తెలంగాణ జాతీయ గీతం ఆలపించిన అనంతరం 99 రోజుల యాక్షన్ ప్లాన్ విజయవంతం చేయుటకు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి ఇందిరా పార్క్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ చందన రవీందర్ మాట్లాడుతూ... పట్టణ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా పాలకవర్గ సభ్యులందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. అనంతరం ర్యాలీగా పాత ఎంపీడీఓ కార్యాలయం వరకు వెళ్లారు.అక్కడ ఉన్న భవనాన్ని వయోవృద్ధుల పెన్షన్ పంపిణీ కేంద్రంగా,యువత కోసం రీడింగ్ రూమ్గా ఉపయోగించుకునేలా అందుబాటులోకి తీసుకురావాలని వార్డు ప్రజలు చైర్పర్సన్, కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నమాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పట్టణ అభివృద్ధి కోసం తాము ఎప్పుడూ ముందుండి సహకరిస్తామని, ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.అనంతరం వార్డు నెంబర్ 16లో పాత ఎంపీడీఓ కార్యాలయం వెనుక శిథిలావస్థలో ఉన్న గోడలను పరిశీలించారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని చైర్పర్సన్ చందన రవీందర్, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కమిషనర్ ఆర్.వెంకట గోపాల్కు ఆదేశించారు.అదే సమయంలో మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య పనులను ప్రారంభించి శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. మురికి కాలువల్లో దోమల నివారణ కోసం పిచుకారి చేయడంతో పాటు క్రిమిసంహారక బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.అదేవిధంగా మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో




పనికి రాని ఫర్నిచర్, స్క్రాప్ వస్తువులను తొలగించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కళ్యాణ్కర్ పద్మాబాయి నర్సింగరావు, కౌన్సిల్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, సెక్షన్ హెడ్లు, మెప్మా సిబ్బంది, ఎస్హెచ్జీ సభ్యులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంకుశాపూర్ ప్రభుత్వ పాఠశాలలో వీడ్కోలు సమావేశం

వాస్తవం : కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంపరిధిలోని అంకుసాపూర్ గ్రామ పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించి, అనంతరం వీడ్కోలు సభను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడవెండి ప్రభాకర్ పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతులు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహేందర్ మాట్లాడుతూ..పాధ్యాయ వృత్తి ఉన్నతమైన విలువలతో భావి భారత పౌరులను తీర్చిదిద్దే గొప్ప వృత్తి అని తెలిపారు. ఒక రోజు పాఠాలు బోధించేందుకు తాను రాత్రి నుంచే పాఠ్యాంశాలు సిద్ధం చేసి విద్యార్థులకు బోధించానన్నారు. తల్లిదండ్రుల తర్వాత గురువు పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.అనంతరం ఏడవ తరగతి విద్యార్థులు ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత కార్యక్రమాలతో విద్యార్థులు ఆహుతులను అలరించారు.



ఈరోజు ప్రధానోపాధ్యాయ బాధ్యతలను మహేందర్ నిర్వహించగా,ఉపాధ్యాయ బాధ్యతలను అర్చన,నిత్య శ్రీ, రిషిక్,యశ్వంతి,రేవంత్,అఖిల్,సాత్విక్ తదితరులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కడవెండి ప్రభాకర్తో పాటు ఉపాధ్యాయులు పొన్నాల సంజీవ (తెలుగు), పసునూటి వెంకటేశ్వర్లు (సామాజిక శాస్త్రం),నల్లెల ప్రణీత్ (హిందీ),మహమ్మద్ కమరొద్దీన్, పసుల ప్రభాకర్,నీల సురేష్,గుగులోతువినీత,మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు కాలె లక్ష్మి,ముక్కెర సరిత, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్కు నాచారం గుట్ట బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



మార్కుక్ : వాస్తవం

బీఆర్ఎస్ అధినేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును (కేసీఆర్) నాచారం గుట్ట శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి దేవస్థానం ప్రతినిధులు శుక్రవారం మర్కుక్ మండలం ఎర్రవల్లి లోని తన వ్యవసాయ క్షేత్రంలో కలిశారు. ఈ నెల 8 నుంచి 19 వరకు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఆలయ చైర్మన్ రవీందర్,ఈఓ రంగాచారి,అర్చకులు గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి తో కేసీఆర్కు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆలయ అర్చకులు కేసీఆర్ను ఆశీర్వదించారు.

# కాటారంలో మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

వాస్తవం : కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని జామియా మసీదులో మైనార్టీ సోదరులు కృతజ్ఞతాభివందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని మైనార్టీల సంక్షేమం, మసీదుల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ కాటారం జామియా మసీదుకు రూ.30 లక్షలు, చింతకాని మసీదుకు రూ.30 లక్షలు, ఇబ్రహీంపేట్ మసీదుకు రూ.30 లక్షలు, దేవరాపల్లి--గంగారం--విలాసాగర్ మసీదులకు కలిపి రూ.75 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.అదనంగా కాటారం మండల కేంద్రంలో రూ.50 లక్షల వ్యయంతో షాదీఖానా (కమ్యూనిటీ హాల్) నిర్మాణానికి నిధులు మం



జూరు చేయడంపై ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మత గురువు మిర్జా సిద్దిక్ బేగ్, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, వివిధ మసీదుల అధ్యక్షులు ఎస్కే అమీర్, ఎమ్డీ అంజాత్ ఖాన్,ఎమ్డీ మునీర్,ఎమ్డీ అక్బర్,ఎమ్డీ నయం, ఎమ్డీ ఖాలిక్,ఎమ్డీ సలావుద్దీన్ తదితరులతో పాటు మైనార్టీ నాయకులు చోటా మియా,దాదా మియా,గౌస్, మహమూద్,రావు ఖాన్,కలీం,సలీం,హుస్సేన్ ఖాన్,చాంద్,నసీర్ పాల్గొని మంత్రులకు ప్రత్యేకధన్యవాదాలుతెలిపారు.

## సివిల్ సర్వీసెస్లో ఎంపీడీవో బేతి విక్రమ్కు ఆల్ ఇండియా ర్యాంక్ 472



మర్కుక్ : వాస్తవం

మర్కుక్ మండల అభివృద్ధి అధికారిగా విధులు నిర్వ హిస్తున్న భేతి విక్రమ్ శుక్రవారం విడుదలైన ఇండియా న్ సివిల్ సర్వీసెస్ (ఖుజా) ఫలితాల్లో ఆల్ ఇండియా స్థాయిలో 472వ ర్యాంక్ సాధించి విశిష్ట ప్రతిభ కనబ ర్చారు.ఆయన సాధించిన ఈ విజయంపై మండల ప్ర జలు,సహోద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.ప్రభుత్వ సేవలో కొనసాగుతూ కఠినమైన సివిల్ సర్వీసెస్ పరీ క్షలో మంచి ర్యాంక్ సాధించడం అభినందనీయం అ ని స్థానిక నాయకులు,అధికారులు పేర్కొన్నారు. పట్టుదల,కృషి ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని బేతి విక్రమ్ విజయం మరోసారి నిరూపించిందన్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు,అధికారులు, స్నేహితులు ఆయనను అభినందిస్తూ,భవిష్యత్తులో మ రింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిం చారు. బేతి విక్రమ్ సాధించిన ఈ విజయం మర్కుక్ మండలానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


# దళిత,గిరిజనుల బడ్జెట్ ఖర్చులో నిర్లక్ష్యం

**అంబేద్కర్ అభయహస్తం పథకం వెంటనే ప్రారంభించాలి**
**చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్**
**డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి




రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధుల చట్టం కింద కేటాయించిన బడ్జెట్‌ను ఖర్చు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం, వివక్షత ప్రదర్శిస్తోందని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి విమర్శించారు. శుక్రవారం గజ్వేల్ అంబేద్కర్ భవన్‌లో డిబిఎఫ్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధుల బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులపై శ్వేతపత్రం విడుదల చేయాలని, అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని ప్రారంభించాలని,చేవెళ్ల డిక్లరేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దాసరి ఏగొండ స్వామి మాట్లాడుతూ..2025-26 బడ్జెట్‌లో దళితుల ప్రత్యేక నిధి కింద రూ 40,231 కోట్లు కేటాయించినప్పటికీ కేవలం రూ 16,374 కోట్లు మాత్రమే విడుదల చేసి, అందులోనూ రూ 6,726 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు.ఇది దళితుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆందోళన వ్యక్తం చేశారు. డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపులు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు. చేవెళ్ల డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని అమలు చేస్తామని, 12 లక్షల రూపాయలు కేటాయిస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదని విమర్శించారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఎస్సీ యాక్షన్ ప్లాన్ విడుదల చేయలేదని తెలిపారు. కళాకారుడు గిరిపల్లి మల్లేశం మాట్లాడుతూ స్వయం ఉపాధి పథకాలు అమలు కాకపోవడంతో నిరుద్యోగ యువత తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు. ఎస్సీల జనాభా ప్రకారం 18 శాతం రిజర్వేషన్లు పెంచుతామని ఇచ్చిన హామీని ప్రభుత్వం మరిచిందని విమర్శించారు. ఎస్టీల ప్రత్యేక అభివృద్ధి నిధి కింద రూ 17,154 కోట్లు కేటాయించినప్పటికీ కేవలం రూ 3,431 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు తెలిపారు. బిఎస్పి నాయకుడు కనక ప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల రాజ్యాంగబద్ధ హక్కుల సాధన కోసం బడ్జెట్ నిధుల కేటాయింపులు,ఖర్చులపై ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.ఎస్సీ,ఎస్టీ అత్యాచార బాధితులకు నష్టపరిహారం, పునరావాసం కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బెజగామ ప్రభాకర్, చంద్రం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంకు ఖాతాదారులకు ఆరోగ్య సౌకర్యాలు

వాస్తవం : చందుర్తి

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేకంగా శనివారం ప్రత్యేక ఆరోగ్య బీమా, ఉచిత క్యాన్సర్ కేర్,ఇన్సూరెన్స్ కవరేజ్,పర్సనల్ యాక్సిడెంటల్ కవరేజ్ ఇతర సదుపాయాలతో కూడిన బ్యాంక్ ఖాతాలను అందిస్తున్నామని బ్రాంచ్ మేనేజర్ తిరుపతి తెలిపారు. కొత్తగా బ్యాంక్ ఖాతా తీసుకునే వారికి మాత్రమే ఇది వర్తిస్తుందన్నారు. దీనికోసం గ్రామంలోని బస్టాండ్ దగ్గర లొ ఉన్న బ్యాంక్ లో మీ ఫొటోస్ , ఆధార్, పాన్ కార్డ్ తీసుకొని రావాలని తెలిపారు.




# ఉరి వేసుకుని వ్యక్తి మృతి

వాస్తవం : మాడుగులపల్లి



ఉరివేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మాడుగుల పల్లి మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుక్కడం గ్రామానికి చెందిన ఆవుల మల్లేష్ తండ్రి జానయ్య వయసు 41 సంవత్సరాలు కులం యాదవ్ కొంతకాలంగా తాగుడుకు బానిసై గురువారం తన భార్య శైలజ తో గొడవ పడడంతో ఆమె తన పుట్టినిల్లు అయిన టువంటి తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామానికి వెళ్ళిపోగా అదే రోజు రాత్రి ఇంట్లో ఫ్యానుకు చీరతో ఉరివేసుకొని చనిపోయాడని ఇంటి పక్కన ఉన్నటువంటి మృతుడి తమ్ముడు ఆవుల వెంకన్న శుక్రవారం ఉదయం ఇంటి వైపు చూడగా తన అన్న ఫ్యానుకు ఉరివేసుకొని చనిపోయినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన మాడుగులపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కు తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు మృతుని భార్య శైలజ ఇచ్చినా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని మాడుగులపల్లి ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు.

**రోడ్డుపైనే వాహనాల పార్కింగ్‌తో**

# ట్రాఫిక్ అంతరాయం



వాస్తవం : కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో గుండా వెళ్లే 353జ జాతీయ రహదారిపై రోడ్డుమీదనే వాహనాలు నిలిపివేయడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ప్రధాన రహదారిపై ఇరువైపులా వాహనాలు అనధికారంగా పార్క్ చేయడం కారణంగా వాహనాల రాకపోకలు మందగించి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర సేవలకు వెళ్లే వాహనాల రాకపోకలకూ ఆటంకాలు ఏర్పడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ పరిస్థితిపై వాహనదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వెంటనే అనధికార పార్కింగ్‌ను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహించాలని సంబంధిత శాఖ అధికారులను కోరుతున్నారు.

**ప్రభుత్వ ఐటీఐలో**

# ఇన్‌సర్వీస్ ప్రవేశాల నోటిఫికేషన్

వాస్తవం : కాటారం

2025--26 విద్యా సంవత్సర ప్రవేశాల కోసం ఇన్‌సర్వీస్ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కాటారం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ డి. చంద్రమోహన్ తెలిపారు.ఫిజికల్, ప్రైవేట్, ఐటీఐ, కాంట్రాక్ట్, జిల్లా జాయినింగ్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.సంబంధిత విభాగంలో కనీసం మూడు సంవత్సరాల అనుభవం కలిగి, ప్రస్తుతం ఈఎస్ఐ మరియు పీఎఫ్ పరిధిలో పనిచేస్తున్న ఇన్‌సర్వీస్ అభ్యర్థులుఅర్హులని వెల్లడించారు.దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీగా మార్చి 15,2026 నిర్ణయించినట్లు తెలిపారు. దరఖాస్తు ఫారాలు సంబంధిత రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం, ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్, ములుగు--వరంగల్ వద్ద పొందవచ్చని సూచించారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



వాస్తవం : దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండలం శేరిపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యను బోధించారు.డీఈవోగా అయాజ్, మండల విద్యాధికారిగా వర్షిత, ప్రధానోపాధ్యాయురాలుగా మనస్విని తోపాటు పలువురు విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు స్వయం పరిపాలనతో తమ బాధ్యతలను తెలుసుకుంటారని అన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బోధన అంశంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు అమల,హర్షిణి,తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం

## లక్షలాది భక్తుల సందడి





**వాస్తవం : వేములవాడ**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శివకళ్యాణ మహోత్సవాల్లో భాగంగా శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ పార్కింగ్ స్థలం వద్ద ఏర్పాటు చేసిన శివార్చన వేదికను రంగురంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం రాజన్న ఆలయంలో స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు, ధ్వజారోహణం, బలిహరణ వంటి కార్యక్రమాలను వేద మంత్రాల నడుమ అర్చకులు నిర్వహించారు. అనంతరం శివార్చన వేదిక వద్ద ఎదుర్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వరుడి తరపున రామకృష్ణ వరకట్నంగా వెయ్యి కోట్లు కావాలని కోరగా, అమ్మవారి తరపున ఆలయ ఈఓ శ్రీమతి ఎల్. రమాదేవి అంగీకరించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై మంగళవాయిద్యాల నడుమ శ్రీ పార్వతి సమేత రాజరాజేశ్వర స్వామివారి ఉత్సవమూర్తులను తీసుకొచ్చి కళ్యాణ తంతును వైభవంగా నిర్వహించారు. ఈ శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించేందుకు సుమారు 50 వేల మందికి పైగా భక్తులు హాజరయ్యారు. కన్యాదాత దంపతులుగా ఈశ్వరగారి సురేష్, నాగలక్ష్మి పాల్గొన్నారు. ఆలయం తరపున ఈఓ ఎల్ రమాదేవి వారికి పట్టు వస్త్రాలను అందజేశారు. వేములవాడ మున్సిపాలిటీ తరపున ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ , మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీత బందోబ స్తు ఏర్పాట్లను పరిశీలించారు. కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు త్రాగు నీరు, అన్నప్రసాదం వంటి ఏర్పాట్లు చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. శివపార్వతుల కళ్యాణం అంగ రంగ వైభవంగా విజయవంతంగా నిర్వహించబడిందని ఆలయ ఈఓ ఎల్. రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, భక్తులు, వివిధ శాఖల అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# నారాయణ పాఠశాలలో ప్రీ ప్రైమరీ ఎన్ ఎన్ ఎల్ సి వేడుక



**వాస్తవం : మేడిపల్లి**

ఉప్పల్ నారాయణ పాఠశాలలో ప్రీ ప్రైమరీ ఎన్ ఎల్ సి వేడుక కార్యక్రమాన్ని ఉప్పల్ నారాయణ పాఠశాల ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిఎం గోపాల్ రెడ్డి, ఏ జీ ఎం బాల పరమేష్, ఆర్ ఎన్ డి ఏ డి మీనా కోఆర్డినేటర్ నూర్జహాన్ హాజరయ్యారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన వెలిగించడం జరిగింది. నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులు తరగతి లో విన్న పాఠ్యాంశాలను తల్లిదండ్రులకు బోధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్ది క్రమశిక్షణ పట్టుదల కష్టపడి చదివే నైపుణ్యం కల్పించి ఎన్ ఎల్ సి కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధన దృక్పథం ఉద్యోగ ప్రమాణాలను పెంపొందించుకోవచ్చు అని తల్లి దండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బృందం తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ ప్రతిష్టాపన

**మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్**



**మేడిపల్లి : వాస్తవం**

శుక్రవారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఉప్పల్ జోన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీరజాదిగూడ పి డ టి కాలనీలో శ్రీభూ, నీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వజ్రేష్ యాదవ్‌ని ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాలు సమాజంలో ఆధ్యాత్మికతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీరజాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్, మేడ్చల్ మల్కాగిరి జిల్లా మాజీగ్రంథాలయం చైర్మెన్ దర్గా దయాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ప్రజాపాలనా ప్రగతిప్రణాళికను**

# విజయవంతం చేయాలి

**మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి**



**వాస్తవం : అందోల్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలని ఆందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్ కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు ఆయన మున్సిపల్ కార్యాలయంలో కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 99 రోజులపాటు జరిగే ఈ కార్యచరణ ప్రణాళికను అందరు భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇందులో పట్టణంలో 99 రోజులపాటు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో ముఖ్యంగా సానిటేషన్, మహిళా సాధికా రత, సిల్క్ డెవలప్మెంట్‌తో పాటు మీద కార్యక్రమాలు చేపడతామన్నారు. ఇందులో ప్రజల భాగస్వామ్యం కావాలని కౌన్సిలర్లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ జై కౌన్సిలర్లు, మెప్మా టిఎంసి బిక్షపతి ,ఆర్పీలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**జోగిపేట మూడో వార్డులో**

# ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ

**పాల్గొన్న వాడు కౌన్సిలర్ అరుణ కుమారి**



**వాస్తవం : అందోల్**

అందోల్ జోపేట మున్సిపల్ పరిధిలోని మూడవవార్డులో వార్డ్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గువేసి భూమి పూజ చేశారు. వార్డులోని కిచన్న పల్లి వరలక్ష్మి కి ఇందిరమ్మ ఇల్లుమంజూరు అయింది. దీనికి వాడు కౌన్సిలర్ మరి అరుణకుమారి ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులతోవార్డులో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తామని లబ్ధిదారులు దీని వినియోగించుకోవాలని తెలిపారు.

# తిగుల్‌లో కంటి వైద్య శిబిరం



**వాస్తవం : జగదేవపూర్**

జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో వాసవి కంటి వైద్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టి మనిషి ఫౌండేషన్ చైర్మన్ పరశురామ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరం వల్ల వృద్ధులకు కంటి సమస్యలు పరిష్కారం అవుతాయని వివరించారు. గ్రామాల్లో పేదలు కార్పొరేట్ హాస్పిటల్ లో డబ్బులు పెట్టి వైద్యం చేయించుకోలేరని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు వారికి వరం లాంటివి అన్నారు. గ్రామాల్లో పేదలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వాసవి కంటి వైద్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు పాషా, గ్రామస్తులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం

వాస్తవం: సిరిసిల్ల

సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని గుర్తిస్తూ,వారి సాధికారతను ప్రోత్సహించడానికి అంతరాష్ట్రీయ మహిళా దినోత్సవం నిర్వహించబడుతుందని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఈజ్యోతి అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని సిరిసిల్ల అప్పర్ ప్రైమరీ స్కూల్లో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పినీరజ ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి,కార్యదర్శి పి లక్ష్మణాచారి సమన్వయంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా జరుపుకుంటామని, మహిళలు కుటుంబం,సమాజం,విద్య,వైద్యం, రాజకీయాలు,వ్యాపారం వంటి అన్ని రంగాలలో విశిష్టమైన సేవలను అందిస్తూ సమాజ పురోగతికి ఎంతో తోడ్పడుతున్నారని అన్నారు.ఈ సందర్భంగా మహిళల సాధికారత,భద్రత మరియు గౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్ల కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లాకు ప్రతిష్టాత్మకం కోర్టు భవన నిర్మాణం

**నేడే శంకుస్థాపన**

**అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తులు**

**వాస్తవం : సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన కోర్టు భవనాల సముదాయం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి మరో ఆకర్షణగా నిలవనుంది. మరో 50 సంవత్సరాల అవసరాలు తీర్చేలా అత్యాధునిక వసతులతో నిర్మించ తలపెట్టిన భవన నిర్మాణానికి శనివారం ఉదయం శంకుస్థాపన జరగనుంది. పాత కోర్టు స్థానంలోనే సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.81 కోట్ల 60 లక్షల వ్యయంతో రూపుదిద్దుకోనున్న భవనంలో 12 రకాల న్యాయస్థానాలు కొలువుదీరేలా తీర్చిదిద్దనున్నారు.ఒక్కో అంతస్తు 21 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవన నిర్మాణం జరగనుంది.విశాలమైన కోర్టు హాళ్లు,ప్రతి అంతస్తులు ప్రత్యేకంగా వాష్ రూమ్ లు కక్షిదారులకు వెయిటింగ్ హాళ్లు కనీసం 300 కార్లకుపార్కింగ్ సౌకర్యం కల్పిస్తూ నూతన భవనం నిర్మించబోతున్నారు.సెల్లార్తోపాటు టెన్ ప్లస్ టు నిర్మాణ శైలితో రాబోయే రెండేళ్లలో పూర్తిస్థాయిలో భవన నిర్మాణాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ప్రతిష్టాత్మకంగా శంకుస్థాపన కార్యక్రమం న్యాయస్థాన భవన సముదాయానికి శనివారం శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు.ఈ మేరకు శుక్రవారం ప్రత్యేకంగా కోర్టు ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజ మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మకంగా శంకుస్థాపన కార్యక్రమా న్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ వర్చువల్ విధానాల్లో శంకుస్థాపనలో పాల్గొంటున్నారని వెల్లడించారు. వీరితోపాటు హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకా రాంజీ,జస్టిస్ కె లక్ష్మణ్,జస్టిస్ విజయసేన్ రెడ్డి, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ ఇవి వేణుగోపాల్, జస్టి స్ పుల్లా కార్తీక్,ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు.జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లోని న్యాయవాదులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో న్యాయమూర్తులు బి పుష్పలత,రాధిక జైస్వాల్,శ్రీ పి లక్ష్మణ చారి,ఏ ప్రవీణ్ కుమార్,న్యాయవాదుల సంఘం సిరిసిల్ల వేములవాడ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, సదానందం,సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రజా పాలన

**ప్రగతి ప్రణాళిక కార్యక్రమం**

**పట్టణంలో భారీ ర్యాలీ,పాల్గొన్న అధికారులు,రాజకీయ నాయకులు**

**వాస్తవం : హుస్నాబాద్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం పురపాలక సంఘ చైర్ పర్సన్ దండి లక్ష్మి , కమిషనర్ టీ. మల్లికార్జున్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. మల్లె చెట్టు చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ప్రజాప్రతినిధులతో, అధికారుల తో, కార్మికులతో కలిసి ర్యాలీ తీశారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక గురించి ప్రముఖుల సందేశాలు ఇచ్చారు. చైర్ పర్సన్ లక్ష్మీ 99 రోజుల కార్యచరణ ప్రణాళికను వివరిస్తూ... పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పట్టణ పరిశుభ్రత ముఖ్యమని చెప్పారు.చెత్తను రోడ్లమీద బహిరంగంగా వేయకుండా మున్సిపల్ వాహనానికి చెత్తను వేరు చేసి అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పద్మ,కౌన్సిలర్స్ చెన్నబోయిన అనూష ,బూరుగు లత,కొండ రజిత,పిల్లి తిరుపతి,బొలిశెట్టి





రాజు,భూక్యా సంపత్,కాశ బోయిన సరిత,గడిపే సతీష్ కుమార్,సావుల మంజుల,పూదరి వరప్రసాద్,కేశవేణి రమేష్,బొల్లి శ్రీనివాస్,ఆకుల రజిత,వైద్యం కిరణ్ ప్రసాద్,గాదెపాక రవీందర్,వాల సుప్రజ,బత్తుల స్వరూప,గోపగోని శోభన్ బాబు,ప్రజా ప్రతినిధులు,పట్టణ ప్రజలు, మున్సిపల్ అధికారులు,వార్డ్ ఆఫీసర్లు,మెప్మా రిసోర్స్ పర్సన్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బైకు అదుపుతప్పి యువకుడు మృతి



**వాస్తవం : హుస్నాబాద్**

బైకు అదుపుతప్పి యువకుడు మృతి చెందిన విషాద ఘటన హుస్నాబాద్ లో శుక్రవారం మధ్యాహ్నం జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన జంగపల్లి వీరయ్యకు ఇద్దరు కుమారులు.ఇందులో రాజు (28) పెద్ద కుమారుడు. అయితే శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని ఒక గార్డెన్ లో జరిగే బంధువుల పెళ్లికి కుటుంబంతో కలిసి వచ్చాడు.ఇంతలో బయటికి వెళ్తానని చెప్పి వెళ్తుండగా నాగారం రోడ్డు లోని కస్తూర్బా కాలనీ వద్ద బైక్ అదుపు తప్పి పక్కనే ఉన్న డ్రైనేజీ కాలువలో పడిపోయాడు. దీంతో తలకు, శరీర భాగాలకు తీవ్ర గాయాలు అవ్వడంతో అక్కడికక్కడే చనిపోయాడని తెలిపారు.ఈ దృశ్యాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజు మరణ వార్తతో కొండాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా తండ్రి వీరయ్యకు ఇద్దరు కుమారులు ఉండగా రాజు పెద్ద కుమారుడు. రాజుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.దీంతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


### గజ్వేల్ మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రారంభం

**పది రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు**
**క్యాంపస్ శుభ్రత, మొక్కల నాటంతో శ్రీకారం**
**పరిపాలనా సామర్థ్య పెంపుపై దృష్టి**
**ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి డాక్టర్ రాఘవీర్**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**



గజ్వేల్ మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమం పరిశుభ్రత,పారిశుధ్యం,పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా చేపట్టారు. మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పది రోజులపాటు కొనసాగే ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణ పరిశుభ్రత, భవనాల సంరక్షణ, మౌలిక వసతుల పరిరక్షణ, రికార్డుల సక్రమ నిర్వహణ, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, డిజిటల్ పరిపాలన బలోపేతం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనితా అబ్రహం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రారంభ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి డాక్టర్ రాఘవీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బోధన,బోధనేతర సిబ్బంది,విద్యార్థినుల సమక్షంలోక్యాంపస్ క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించి మొక్కలు నాటి,పరిశుభ్రత,సమర్థ నిర్వహణపై ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించగా, కార్యక్రమాల అమలును పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు కళాశాల అధికారులు తెలిపారు.

# 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**99 రోజుల కార్యక్రమం పై పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో**
**నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**





శుక్రవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో 99 రోజుల కార్యక్రమం అమలు పై నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,నూతనంగా గెలిచిన స్థానిక నాయకులకు ప్రజల్లో మంచి పేరు సుస్థిరం చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని మార్చి 6 నుంచి మార్చి 15 వరకు జరిగే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కౌన్సిలర్లకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుధ్య సంబంధించి చేయాల్సిన పనులు చైర్ పర్సన్ దృష్టికి తీసుకొని వస్తె వెంటనే వాటిని పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.మున్సిపల్ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేస్తామనిప ఫైల్ తిరస్కరించిన స్పష్టమైన కారణం తెలియజేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.99 రోజుల కార్యక్రమంలో చివరి వరకు ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్ పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ కౌన్సిలర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో

# సరస్వతి దేవి శిలా విగ్రహ ప్రతిష్ఠ

**వాస్తవం : గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలో కేజీ టు పీజీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీ సరస్వతి దేవి శిలా విగ్రహ ప్రతిష్ఠ మరియు నేత్రావిష్కరణ మహోత్సవం శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. 1976--77 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమక్షంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య శ్రీ సరస్వతి దేవికి పూజలు నిర్వహించి, అనంతరం శిలా విగ్రహానికి ప్రతిష్ఠ, నేత్రావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ విద్యాభ్యాసానికి పునాది వేసిన పాఠశాలకు కృతజ్ఞతాభావంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణను అలవరచుకొని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,శ్రీనివాస్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారికి తీర్థ ప్రసాద వితరణ చేయడం జరిగింది.

### మృతుని కుటుంబానికి

# ఉప్పల ట్రస్ట్ ఆర్థిక సహాయం



**వాస్తవం : మాడుగుల**

మాడ్గుల మండలం పరిధిలోని నాగిళ్ళ గ్రామానికి చెందిన వడ్డమోని మైసయ్య గ అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయాన్ని తెలుసుకున్న లిఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సాటు మహేష్ టిఆర్ఎస్ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## వార్డు సభ్యుడు అనిల్‌కు పితృవియోగం



**మర్కుక్ : వాస్తవం**

మర్కుక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు బబ్బూరి అనిల్ తండ్రి చంద్రమౌళి గౌడ్(56) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.వార్డు సభ్యుడు అనిల్‌కు మనోధైర్యం కల్పించారు. పరామర్శించిన వారిలో గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి,కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్,సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం గౌడ్, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్, బాల్ నరసయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### మొంథ తుఫాన్ బాధితులకు

# నష్టపరిహారం ఇచ్చేది ఎప్పుడు



**వాస్తవం : హుస్నాబాద్**

హుస్నాబాద్ నియోజకవర్గంలో మొంథ తుఫాను ప్రభావంవల్ల రైతులు చేతికి వచ్చిన వ్యవసాయ పంటలు నేలకొరిగి వరి, మొక్కజొన్న ,పత్తి పంటలు వర్షాలకు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన పరిస్థితి నెలకొందని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌ డ్ అన్నారు.నాలుగు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో ఘోరంగావిఫలం కావడం జరిగిందని చెప్పారు. మొంథ తుఫాన్ బాధితు ల రైతుల పంట వివరాలు వ్యవసాయ శాఖ తమవిచారణలో భాగంగా నివేదిక పంపడం జరిగిందని,ఇట్టి విషయంలో కేంద్రములో ఉన్న మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఎకరానికి రూ.10 వేలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు దాని ఊసే ఎత్తడం లేదని విమర్శ చేశారు.రైతుబంధు కూడా మార్చి నెల వచ్చిన ఇంకా అందలేదనీ,హుస్నాబాద్ నియోజకవర్గంలో దాదాపు 4000 మంది రైతు లు నష్టపోయినట్టు వ్యవసాయ శాఖ అంచనా వేయడం జరిగిందని. రైతులను ఆదుకోకపోతే బీఎస్పీ పార్టీ పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్,నాయకులు విక్రం,తదితరులు ఉన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే



వాస్తవం : జూబ్లీహిల్స్

తెలంగాణ రాష్ట్రం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ ఎం ఎల్ ఎ పదవి చెప్పట్టి వందరోజులు అయిన సందర్భంగా( శుక్రవారం వరకు 6/3/2026)నిర్వహిస్తున్న వంద శంకుస్థాపనల కార్యక్రమంలో భాగంగా, సోమాజిగూడ డివిజన్ శ్రీనగర్ కాలనీలో 14 ప్రాంతాల్లో రహదారులు,డ్రైనేజీలు,పార్కులు,కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక,రిటైనింగ్ వాల్,డ్రింకింగ్ వాటర్ లైన్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి పనులతో కాలనీ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడంతో పాటు ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ ఏర్పడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు..ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ,స్థానిక మాజీ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్, రహమత్ నగర్ మాజీ కార్పొరేటర్ సి.ఎన్ రెడ్డి భవాని శంకర్,నాగార్జున రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు

# పెన్నులు ప్యాడ్ పంపిణీ.



వాస్తవం : గంభీరావుపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ఆదర్శ పాఠశాల లో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ సహకారంతో సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థి విద్యార్థినీలకు పెన్నులు ప్యాడు పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని పాఠశాల పేరు నిలబెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి తో పాటు మాజీ ఏఎంసిచైర్మన్ హనుమంత రెడ్డి,మాజీ. డైరెక్టర్ రాజిరెడ్డి, గ్రామ శాఖ టిఆర్ఎస్ అధ్యక్షులు వేణు, వార్డ్ మెంబర్ స్వామి పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో

# వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం

వాస్తవం : మంచిర్యాల

ప్రభుత్వ డిగ్రీ కళాశాల,మంచిర్యాలలో జిల్లా స్థాయి "వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్" కార్యక్రమం శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా, కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్‌గా డాక్టర్ ఎం.కుమారస్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్,అసోసియేట్ ప్రొఫెసర్, రసాయన శాస్త్ర విభాగం,ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల వ్యవహరించి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల నుండి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని "ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు భారత ప్రజాస్వామ్యానికి పాఠాలు" అనే అంశంపై తమ ఉపన్యాసాలను అందించారు. ఈ ఉపన్యాస పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించనున్నారు. రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో పార్లమెంట్‌లో ఇదే అంశంపై ఉపన్యాసం ఇవ్వడానికి అవకాశం లభిస్తుంది.ఈ కార్యక్రమాన్ని మై భారత్ పోర్టల్ సమన్వయంతో నిర్వహించారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణయితలుగా ఏం. గోపాల్ (రిటైర్డ్ ప్రిన్సిపల్,డిగ్రీ కళాశాల బెల్లంపల్లి),జి.శ్రీనివాస్ (అడ్వకేట్, బెల్లంపల్లి), ఎస్. కమలాకర్ (అధ్యాపకులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల చెన్నూరు), లెఫ్టినెంట్ భుక్య





తిరుపతి (ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోదావరిఖని), డాక్టర్ ఎస్. హరీష్ కుమార్ (అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల) వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి ఆర్. శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ అడ్వైజరీ కమిటీ సభ్యులు,కాకతీయ యూనివర్సిటీ వరంగల్,కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ డా.కె.రాజయ్య,వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లుహాజర య్యారు.జిల్లా స్థాయిలో ఐదుగురు విజేతలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి పంపించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మేం అభివృద్ధి చేస్తుంటే

**హైదరాబాద్, మార్చి 06:** తెలుగు సినీ పరిశ్రమ టాలీవుడ్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సినిమా షూటింగ్‌ల కోసం చిత్ర యూనిట్ విదేశాలకు వెళ్తున్నారన్నారు. హైదరాబాద్ కంటే సుందరమైన నగరం దేశంలోనే లేదని పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని కొత్వాల్ గూడలో ఎకో హిల్ పార్క్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏం అన్నారంటే.. 'మంచి ప్రభుత్వం ఉంటే ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేసుకోవచ్చు. చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నగరానికి కృష్ణా, గోదావరి నీళ్లు నగరానికి తీసుకువచ్చారు. నాటి నిజాం నవాబ్ ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యతో వరదల నివారణకు మూసిపై నిర్మాణాలు చేపట్టారు. వికారాబాద్‌లో నిజాం నవాబ్ మెడిసిన్ ప్లాంట్‌లు నాటారు. ఉస్మానియా హాస్పిటల్, గోల్కొండ, అసెంబ్లీ తదితర చారిత్రాత్మక కట్టడాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ ఆక్రమణలతోపాటు చెత్తతో నిండిపోయింది. గొప్ప సుందరమైన నగరం హైదరాబాద్. నగరాన్ని మంచిగా చేస్తానంటే వాళ్లు ఒప్పుకోవడం లేదు. మేము చేయలేదు.. నువ్వు చేయొద్దని అంటున్నారు. వాళ్లకు ఫార్మ్ హౌస్‌లు వచ్చాయి. నగరాన్ని మంచిగా చేసుకోవడానికి మన ప్రజా ప్రతినిధులను విదేశాలకు పంపాం. విమానాశ్రయం కట్టే సమయంలో కొంత వ్యతిరేకత వచ్చింది. కానీ ఇప్పుడు అది పెద్ద ఆస్తిగా మారింది. మూసి మురికిలో బతకాలని ఎవరు అనుకోరు. శంషాబాద్ బుల్లెట్ ట్రైన్ హబ్‌గా మారబోతుంది.బెంగళూరు, అమరావతి, చెన్నైకి ఇక్కడి నుంచే బుల్లెట్ ట్రైన్ సౌకర్యం రాబోతుంది. కొత్త ప్రాజెక్ట్‌లు వచ్చినప్పుడు కొందరికి ఇబ్బంది ఉంటుంది. వాళ్ళను అనాథలను చేయబోం. భూమి, ఇళ్లు కోల్పోతున్న వారిని ఆదుకుంటాం. నిర్వాసితులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం. ప్రపంచంలోనే గొప్ప నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం. ట్రంప్, ఎలాన్ మస్క్ లాంటి వాళ్ల సంస్థలు హైదరాబాద్‌కు రాబోతున్నాయి. ప్రపంచంతో పోటీపడేలా హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేస్తాం. గొప్పగా అభివృద్ధి చేస్తుంటే కొందరు అడ్డుపడుతున్నారు. అక్క చాలా కాలం మంత్రిగా పని చేసింది. ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంటే వాళ్లను వీళ్లను తీసుకొచ్చి విమర్శిస్తుంది.అక్క కుటుంబానికి 40 సంవత్సరాలు అండగా ఉన్న ఈ ప్రాంతంలో అభివృద్ధి జరుగుతుంటే అడ్డుకుంటుంది. ఏం చేసినా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అడ్డు పడుతున్నాడు. హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తాం. మూసి పక్కన నైట్ ఎకానమీనీ ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తాం. ఆయా నియోజకవర్గాల్లోనే ప్రభుత్వ స్థలాలను చూసి వాటిలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం.పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేశాం.. సన్న బియ్యం ఇస్తున్నాం. ఇందిరమ్మ చీరల్లో ఆడబిడ్డలు పాలపిట్టల్లా మెరిసిపోతున్నారు. గతంలో ఇచ్చిన బతుకమ్మ చీరలను పిట్టలు కొట్టడానికి వాడారు. ఈ సారి ఇందిరమ్మ చీరలను మరో రంగులో ఇస్తాం. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవాలి'.. అంటూ సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతోపాటు ప్రజలకు పిలుపునిచ్చారు.

# సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన

**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**-చందుర్తిలోని ఆసుపత్రిలో**

**ప్రత్యేక వైద్య నిపుణుల వైద్య సేవలు ప్రారంభం**

**వాస్తవం : చందుర్తి**

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక అమలు చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక అమలులో భాగంగా మార్చి 6 వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ దాకా చేపట్టనున్న కార్యక్రమానికి చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్రీకారం చుట్టారు. చందుర్తిలోని ఆసుపత్రిలో శుక్రవారం జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్, పిల్లల,కంటి, దంత, ఎముకల వైద్య నిపుణుల వైద్య సేవలను ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి హాజరై శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ....ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, వాటి పై ప్రజలను చైతన్య పరచాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. జిల్లాలోని రెండు మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల ప్రజలకు ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక కింద ఆరు విభాగాల్లో స్పెషలిస్ట్ వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ....ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక మార్చి 3 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి .. మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు 99 రోజుల ప్రణాళిక ప్రకటించారని వెల్లడించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, హాస్టల్స్ లోపల, బయట పరిశుభ్ర పనులు చేయాలని, రోడ్లు, మురుగు కాలువలు శుభ్రం చేయాలని, డంపింగ్ యార్డ్ పూర్తి



స్థాయిలో వినియోగించాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో వివిధ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసిందని వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, చందుర్తి సర్పంచ్ పులి సత్యం, ఆసిరెడ్డిపల్లి సర్పంచ్ బొజ్జ మల్లేశం,డీఆర్డీఓ గీత, చందుర్తి మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, చందుర్తి వైద్యాధికారి డాక్టర్ వేణు మాధవ్, తహసీల్దార్లు భూపతి, జయంత్ కుమార్, జీపీడీఓ పద్మజ, ఎంపీడీఓ రాధ, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.